ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు ఎన్టీపీసీ తెలియచేసింది.

2. మాజీ మంత్రి తారక రామారావు తన ఫోన్ ట్యాప్ చేయించారని ఫోన్ ట్యాపింగ్ పై దేవాలయంలో ప్రమాణం చేసినందుకు కేటిఆర్ సిద్ధంగా ఉన్నారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు.

3. ఆపరేషన్ సిందూర్ లో మన దేశం పాకిస్తాన్ కి చెందిన అయిదు యుద్ధ విమానాలను కూల్చివేసిందని వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ A P సింగ్ వెల్లడించారు.

4. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నారు.

**CM-NTPC:**

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు ఎన్టీపీసీ తెలియచేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ నేతృత్వంలోని బృందం, సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు 80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించింది. ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని ఎన్టీపీసీ బృందం వివరించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

PN

**BANDI SANJAY:**

మాజీ మంత్రికి తారక రామారావు తన ఫోన్ ట్యాప్ చేయించారని ఫోన్ ట్యాపింగ్ పై దేవాలయంలో ప్రమాణం చేసినందుకు కే టిఆర్ సిద్ధంగా ఉన్నారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు. కరీంనగర్లో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ టీఆర్ఎస్ తెలంగాణలో లోపాయికార్తీ అవగాహనకు వచ్చాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడంలో వైఫల్యాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ప్రశ్నించడం లేదనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దురాగతాల పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవట్లేదని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు పేరిట కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు.

PTC, KRMNR

**ECI:**

ఎన్నికల కమిషన్ ఈరోజు గుర్తింపు లేని 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగించింది. 2019 నుంచి గత ఆరేళ్లలో ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయాలన్న కనీస అర్హతను నెరవేర్చని కారణంగా ఈ పార్టీలను డి లిస్టు చేసినట్లు ఎన్నికల కమిషన్ తెలియజేసింది. ఈ 334 గుర్తింపు లేని నమోదైన రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి రాజకీయ పార్టీల నమోదుకు సంబంధించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం వరుసగా ఆరేళ్లపాటు ఒక ఎన్నికలో కూడా పోటీ చేయకపోతే పార్టీని నమోదైన పార్టీల జాబితా నుంచి తొలగిస్తారు రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు చేసిన సిఫారసులు వాస్తవాలను పరిశీలించిన అనంతరం ఎన్నికల కమిషన్ 334 పార్టీలను చేసింది. మొత్తం 2854 ఆర్ యు పి పీ లకుగాను 2520 పార్టీలు జాబితాలో మిగిలి ఉన్నాయి.

PN

**ASHWINI VAISHNAW:**

కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కర్మాగారం నిర్మాణంలో గణనీయమైన ప్రగతి సాధించామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఇప్పటికీ సివిల్ ఎలక్ట్రికల్ సదుపాయాల నిర్మాణం దాదాపుగా పూర్తయిందని , చాలావరకు యంత్రాలను ఇప్పటికి నిర్మాణ స్థలానికి తరలించారని కేంద్రమంత్రి చెప్పారు . కాజీపేటలో రైల్వే తయారీ విభాగాన్ని 521 కోట్ల 36 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించాలని భారతీయ రైల్వే నిర్ణయించిందని, అత్యాధునిక రైల్వే కోచ్ల తయారీకి సామర్థ్యాన్ని ఈ కర్మాగారం కలిగి ఉంటుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఈ ఏడాది జులై నాటికి 310 కోట్ల 78 లక్షల రూపాయల మేరకు ఈ పనిపై ఖర్చు చేశారని మంత్రి చెప్పారు . రాజ్యసభలో నిన్న కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అశ్విని వైష్ణవ్ తెలియచేశారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో షెడ్యూల్ పదమూడు ప్రకారం కాజీపేటలో సమీకృత కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం గురించి అనిల్ కుమార్ యాదవ్ అడిగారు.

DESK

**//BREAK//**

**AIR CHIEF:**

ఆపరేషన్ సింధూర్ లో పాకిస్తాన్ కు చెందిన ఐదు యుద్ధ విమానాలను భారత్ కూల్చివసిందని వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ చెప్పారు. ఈరోజు బెంగళూరులో 16వ ఎయి ర్ ఛీ ఫ్ ఎల్ ఎం కాట్రే స్మారోపన్యాసం చేస్తూ ఆయన పాకిస్తాన్ వైమాని కథ దానికి చెందిన ఐదు యుద్ధ విమానాలు , ఒక యుద్ధ సూచన విమానాన్ని భారతు్కల దోసిందని చెప్పారు . వీడియో ఫుటేజ్ తో సహా వివరణ అందిస్తూ ఆయన 300 కిలోమీటర్ల దూరంలో కనీసం 5 యుద్ధ విమానాలు కూల్చి వేస్తామని చెప్పారు. షాబాజ్ జకోబార్ విమానాశ్రయంలో ఎఫ్ 16 వంటి విమానాలపై చెప్పండి దాడి జరిపి వాటిని ధ్వంసం చేసినట్లు కూడా వైమా అనే కథల ప్రధానాధికారి తెలియచేశారు.

soundbite

**NSD**

**PCC:**

ఈనెల 23వ తేదీ తరవాత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తన జనహిత పాదయాత్రను పున ప్రారంభిస్తుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఈరోజు పార్టీ కార్యాలయంలో విలేకరులకు తెలియజేశారు. బీసీలకు కోటా గురించి మాట్లాడుతూ ఆయన బీజేపీ ఎంపీలు బండి సంజయ్ , అరవింద్, ఈటెల రాజేందర్ ఈ విషయంలో మౌనం పాటించడం బిసి ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని అన్నారు . బిజెపి సీనియర్ నాయకులు మొదట ఢిల్లీలో గుజరాత్ లో , ఉత్తరప్రదేశ్లో మైనారిటీలకు వచ్చిన రిజర్వేషన్ గురించి మాట్లాడాలని ఆయన అన్నారు. శాసనసభలో బీసీ బిల్లుకి మద్దతు ప్రకటించిన బిజెపి కేంద్రంలో అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు.

MSL

**RAILWAYS RETURN JOURNEY**:

రైలు ప్రయాణంలో ఒకేసారి రిటర్న్ జర్నీ టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు 20% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని రైల్వే శాఖ ప్రకటించింది . రౌండ్కే పజీ పథకాన్ని అమలు చేయాలని టిక్కెట్లు రాకపోకలకి ఒకేసారి ఒకే ప్రయాణికులకు బుకింగ్ చేస్తే 20% డిస్కౌంట్ ఇవ్వనున్నామని రైల్వే శాఖ ప్రకటించింది . ఈ పథకం కింద బుక్ చేసిన టికెట్లకు రిఫండ్ అనుమతించరు ఈ నెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు అడ్వాన్స్ రిజర్వేషన్ కాలానికి ఈ పథకాన్ని అమలు చేస్తారు.

NSD

**ADIVASI:**

పాల్వంచ మండలం , పాత సూరారం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పాత సూరారం గ్రామంలో ఆదివాసీ కుటుంబాలందరూ ఎంతో ఆరాధనతో, ప్రేమతో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని

అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐటిడిఏ నుండి పై జంక్షన్ వరకు ఆదివాసి సంఘాలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐటిడిఏ ప్రాంగణంలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసి అమరులను గుర్తు చేసుకున్నారు.

PTC,  KOTHAGUDEM, MULUGU

**SIRCILLA BITE:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద , మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన లబ్ధిదారుడు రావుల రవీందర్ చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయన్నారు.

బైట్ ... రావుల రవీందర్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**INDIRAMMA:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై చెల్లింపులన్నీ బ్యాంకు ఖాతా వివరాలతో సంబంధం లేకుండా, నేరుగా ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ద్వారానే జరుగుతాయని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతం ఒక ప్రకటనలో తెలిపారు.

PN

MBNR SOUND BITE:

మహబూబ్ నగర్ గ్రామీణ మండలం దివిటిపల్లి వద్ద అమర్ రాజా బ్యాటరీ కంపెనీలో నూతనంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మూడు కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు.

soundbite ... ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

PTC, MBNR

**RAKSHA BANDHAN:**

సోదర ప్రేమకు సంకేతమైన రక్షాబంధన్ పండుగను ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా తమ అన్నదమ్ముల సౌభాగ్యం , ఆరోగ్యం , శ్రేయస్సు కోరుతూ సోదరీమణులు రాఖీలు కట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ విష్ణుదేవ వర్మ ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులో రాఖీలు మిఠాయిలు అమ్మే దుకాణాల్లో భారీ ఎత్తున కొనుగోళ్లు జరిగాయి . రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి తనసరి అనసూయ సీతక్క మాజీ మంత్రి గీతారెడ్డి రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద , బ్రహ్మకుమారిలు, ఇతర మహిళ నాయకులు ముఖ్యమంత్రికి రాఖీ కట్టారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ నాయకులు రాణి రుద్రమ , మహిళ మోర్చా అధ్యక్షులు శిల్పా రెడ్డి , మహిళ నేతలు, నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

PN

**GHMC:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అందించే పౌర సేవలను మెరుగుపరిచేందుకు ఈరోజు కొత్త డిజిటల్ సేవలను ప్రారంభించారు . ఇకపైన ఆస్తుల యజమానులు ఆస్తి పన్ను చెల్లింపు భవంతులకి అనుమతులు ఫిర్యాదుల పరిష్కారం కోసం వివిధ ఆన్లైన్ సేవలను

జిహెచ్ఎంసి ద్వారా అందుకోవచ్చు . ఈ ఆన్లైన్ ప్లాట్ఫారం ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను ఇంటి వద్దనే సేకరించడం పర్యావరణానికి అనుకూలమైన పద్ధతిలో వ్యర్థ పదార్థాలను డిస్పోస్ చేయడం మొదలైన సేవలు కూడా ఉంటాయి. కొత్త వ్యవస్థ ద్వారా పౌరులు దోమల నివారణకు ఫాగింగ్ ప్రజారోగ్య సేవలు చెత్త గురించిన ఫిర్యాదులు చేయడము భవన నిర్మాణ శిఖరాల తరలింపు మొదలైన వాటి గురించి కూడా ఫిర్యాదు చేయవచ్చు . జిహెచ్ఎంసి క్షేత్రస్థాయిలో తనిఖీలను జియో ట్యాగ్ ఫోటోలు ఆధారంగా చేపట్టి జవాబుదారీతనాన్ని పెంచే చర్యలు తీసుకుంటుంది.

PN

**WEATHER:**

రేపు 13 తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది . ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు ఈదురుగాలులు రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాల్లో చూడవచ్చునని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిర్మల్ , నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు , భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , సిద్దిపేట , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ , కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తన తాజా నివేదికలో వెల్లడించింది. అదనంగా రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లుల కురుస్తాయి ఈదురు గాలులు వీస్తాయి.

**PN**

**DEFENSE:**

మన దేశంలో రక్షణ ఎగుమతులు గత ఏడాది 23 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని రానున్న రెండు , మూడు సంవత్సరాల్లో రెట్టింపు అవుతాయని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ కార్యదర్శి అత్యాధునిక రక్షణ సాంకేతిక పరిజ్ఞాన సంస్థ పాలకమండలి చైర్మన్ డాక్టర్ సమీర్ ఖామత్ చెప్పారు . ఈరోజు పూణే లో సంస్థ 14వ స్నాతకోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఆయన భారత రక్షణ సామగ్రి పరికరాలకు పశ్చిమాసియా , ఆఫ్రికా , దక్షిణాసియా దేశాల్లో ఇంకా ఎంతగానో డిమాండ్ ఉందని చెప్పారు . ఆపరేషన్ సింధూర

సమయంలో భారత్ సాయుధ దళాలకు డిఆర్డిఓ అభివృద్ధి పరిచిన దేశీయ ఆయుధాలు సామాగ్రి ఎంతగానో సహాయపడ్డాయని ఆయన తెలియజేశారు.

NSD

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 9TH AUG, 2025**

**SDP:BL (Released at 16:15) PAGE NO: 01**

**ASHWINI VAISHNAW :** Union Railway Minister Ashwini Vaishnaw has said that significant progress has been made with respect to construction of Railway Manufacturing Unit (RMU) at Kazipet, with the civil and electrical infrastructure nearing completion and the majority of the machinery and plants delivered. The Union Minister said the Indian railways has planned to develop RMU at Kazipet at a cost of 521.36 crore rupees which will be capable of manufacturing and maintaining a variety of modern rolling stocks. Till July' 2025 expenditure amounting to 310.78 crore rupees has been incurred on this work, the Minister said. He was replying to a question posed by Congress MP Anil Kumar Yadav in Rajya Sabha yesterday on Integrated Coach Factory (ICF) in Kazipet, as mandated under schedule 13 of the Andhra Pradesh Reorganisation Act-2014. DESK11

**DEFENCE EXPORTS:** India's defence exports touched 23,000 crore rupees last year and are expected to double within next two to three years, said Dr. Sameer Kamat, Secretary of Department of Defence Research & Development and Chairman, Governing Council of Defence Institute of Advanced Technology (DIAT). He was addressing media in Pune today after DIAT's 14th convocation ceremony. Dr. Kamat stated Indian defence equipment has high demand in Middle Eastern, African, and South Asian countries. Addressing convocation, he noted during 'Operation Sindhur', Indian Armed Forces were significantly supported by DRDO-developed indigenous weapons, armaments, and equipment. NSD 9

**AIR CHIEF:** Chief of the Air Staff, Air Chief Marshal A P Singh has said India downed five fighter aircrafts of Pakistan during Operation Sindoor. Speaking at 16th Air Chief L M Katre lecure in Bengaluru today, the Chief of Air Staff said five Pakistan Air force aircrafts and one AWaCS aircraft were put down by India. Speaking in detail along with video footage, he said they have at least five fighters confirmed kills and one large aircraft which could either be an ELINT aircraft or an AEW&C aircraft. He informed that they were taken down at a distance of about 300 kilometers. He also mentioned about attacks on Shahbaz Jacobabad airfield being destroyed by our missiles, where some aircrafts like F16 were damaged.NSD9

**ALL INDIA RADIO : HYDERABAD**